ఎల్ ఓసీలు అందజేత

బాధితులకు ఎల్ఓసీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 26: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన ఎన్. కనకయ్యకు రూ. 2లక్షలు, వెంకటాపురం డివిజన్‌కు చెందిన డి హేమేందర్‌కు రూ.1.5వేలు, గౌతంనగర్ డివిజన్‌కు చెందిన ఎస్. సురేందర్‌కు రూ.2 లక్షలు ఎల్ఓసీ చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మౌలాలి డివిజన్ శివానంద్‌నగర్ కాలనీలోని బండ చెరువు సమీపంలో 20 సంవత్సరాలుగా చట్టబద్ధమైన అనుమతులను తీసుకొని 100 గజాల్లో ఇల్లు నిర్మాణం చేసుకున్నామని ఎమ్మెల్యేకు తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా చట్టం కింద మా ఇల్లను కూల్చివేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి చట్టబద్ధమైన పోరాటం చేద్దామని న్యాయనిపుణులతో సలహాలు ,సూచనలు తీసుకొని ముందుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిశోర్‌గౌడ్, రాముయాదవ్, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్ జల్ మిత్ర కార్యక్రమం ముగింపు

తాగునీటి సహాయకులకు శిక్షణ ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసాచారి.

శామీర్‌పేట, సెప్టెంబర్ 26 : ప్రతి పనిలోనూ విషయ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి కచ్చితంగా అవసరపడుతుందని మేడ్చల్ జిల్లా పరిషత్ సీఈవో దిలీప్‌కుమార్ అన్నారు. నల్ జల్ మిత్రా కార్యక్రమంలో భాగంగా శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న తాగునీటి సహాయకుల శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. శిక్షణ పొందిన సహాయకులకు ఉత్తీర్ణత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసచారి,డీఆర్‌డీవో సాంబశివరావు, డీపీవో వెంకయ్య, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసచారి, ఈఈ జ్యోతి, ఎంపీడీవో మమతాభాయి, డీఈలు మహేందర్, విజయశ్రీ, ఏఈఈలు శ్రీదేవి, స్వామి, అఖిల శామ్యూల్, అభిషేక్, విద్యాసాగర్, మంచినీటి సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలకు పీసీబీలు వెన్నెముక

వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న కార్యదర్శి త్రిశూల్ రెడ్డి

మేడ్చల్, సెప్టెంబరు 26 : ఎలక్ట్రానిక్ పరికరాలకు పీసీబీలు వెన్నెముఖ అని, స్మార్ట్ ఫోన్‌ల నుంచి పారిశ్రామిక రంగాల్లోకి సంక్లిష్టమైన యంత్రాల వరకు పీసీబీ(ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు)లు ఉపయోగపడుతాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ హెచ్‌వోడీ డాక్టర్ పురుషోత్తమ ప్రసాద్ అన్నారు. కళాశాలలో పీసీబీలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో పీసీబీల రూపకల్పన, తయారీ విధానం, వినియోగించే లోహాల ఎంపిక, నాణ్యత పరీక్షించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, డైరెక్టర్ మోహన్‌బాబు, కో ఆర్డినేటర్ పవిత్ర పాల్గొన్నారు.

వృద్ధులకు క్రీడా పోటీలు

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో ఆటలు ఆడుతున్న వృద్ధులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 26: అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా గురువారం సాధన వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆటపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి , అధికారులు స్వాతి, యాదగిరి, సాధన సంస్థ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి, డైరెక్టర్ సుశీలు, అంగన్‌వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

అస్సాం సీఎంను కలిసిన కార్పొరేటర్ల బృందం

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 26: జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల స్టడీ టూర్‌లో భాగంగా నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి అస్సాంలో పర్యటించారు. అందులో భాగంగా గురువారం జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత నేతృత్వంలో అస్సాం సీఎం హేమంత బిస్వాస్‌ను ఆమెతోపాటు కార్పొరేటర్ల బృందం కలిశారు. ఆ పట్టణంలో పారిశుధ్యం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వారు క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.

శ్రీవారి హుండీ లెక్కింపు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 26: ఆనంద్‌బాగ్ చౌరస్తాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కర్క మోహన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 58 రోజుల హుండీ లెక్కింపు ద్వారా రూ. 2,87,386 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏ.బి. రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: ఈసీఐఎల్ చౌరస్తాలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, రజక సంఘాల ప్రతినిధులు

కండ్లకోయలోని పోలీస్ శిక్షణా కళాశాలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ బాబు, అసిస్టెంట్ కమాండెంట్ జవహర్, సిబ్బంది



లక్ష్మీనర్సింహాస్వామికాలనీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మేయర్ మేకల కావ్య

వీరనారి చాకలి ఐలమ్మ

- ఐలమ్మ చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళి
- పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, రజకసంఘాలు
- ఆమె పోరాటాన్ని గుర్తుచేసిన పలువురు

నేరేడ్‌మెట్: ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

హకీంపేట-సింగాయిపల్లిలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ సురేశ్, కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు శంకర్.

కీసరలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

అం జిరెడ్డి, బి. రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంరెడ్డి, మహేందర్‌రెడ్డి,రమేష్, తెలంగాణ రజక సమితి గౌరవ అధ్యక్షు అశోక్, రాష్ట్ర అధ్యక్షులు రాములు, రాజు, సోమయ్య, రవి, జంజిరాల సత్యనారాయణ, కుమారు పాల్గొన్నారు.

● **నేరేడ్‌మెట్:** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

● **రామంతాపూర్:**రామంతాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు పూలమాలవేసి నివాలర్పించారు. కార్యక్రమంలోరజక సంఘం అధ్యక్షులు లింగం, దానయ్య,రవి,కృష్ణ,రాజేశ్,భీమేశ్,ఆనంద్,జిత్తు,శుంభులింగం, శ్రీనివాస్,సాయి, విజయ్‌కుమార్ ,టీఆర్ఎస్ నాయకులు సంపత్‌రావు, నర్సింహ,సూరంశంకర్,చాంద్‌పాష, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్,సాగర్,సాలార్,శ్రీను,లక్ష్మి ,లక్ష్మిబాయ్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ తవి గిరిబాబు ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోయాదగిరి, రవి,లింగం, ప్రసాద్,అరుణసాయి,చంద్రం,అశోక్ పాల్గొన్నారు.చాకలి ఐలమ్మ విగ్రహానికి ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రఫీక్,నామ్‌రాజిరెడ్డి,ఉపేందర్‌రెడ్డి,లింగమయ్య,సతీశ్‌గౌడ్, భాస్కర్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అధ్యాపకులు పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో డాక్టర్ తిరుపతయ్య పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:** జిల్లా కలెక్టరేట్‌లో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లారజక సంఘం నేతలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రజక సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

● **కీసర:** మండలంలోని పలు గ్రామాల్లో చాకలి ఐలమ్మ జయంతి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

● **శామీర్‌పేట:** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీలోని హకీంపేట-సింగాయిపల్లిలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు శంకర్, నాయకులు కృష్ణ, మురళిగౌడ్, ధర్మారెడ్డి, జాఫర్, బాల్‌రాజు,శశాంత్,మల్లేశ్‌గౌడ్,నాగేశ్వర్‌రా వు, సురేశ్, శ్రీనివాస్, రాఘవేంద్ర, సాయి,శివన్న,శశి ఉన్నారు.



రామంతాపూర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు

రామంతాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహ వద్ద నివాళులర్పించిన మందమూల పరమేశ్వర్‌రెడ్డి.

నాగారం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, రజక సంఘం నేతలు, నాయకులు

IMMANUEL BUSINESS SCHOOL
(Approved by AICTE, Affiliated to JNTU-H)
Solipet (V) Bommalaramaram (M) YBG (D) Hyderabad
Cont: 9533523406
SPOT & MANAGEMENT QUOTA ADMISSION (MBA"B"Category) NOTIFICATION 2024-2025
The Last Date for receiving of Application from the eligible Candidates is 01-10-2024
MBA "B" CATEGORY NOTIFICATION 2024-2025

Intake	Category 'B' Seats
120	36
	SECRETARY

వరిలో సమస్య రక్షణ చర్యలు చేపట్టాలి

కీసరలో వరి పొలాలను పరిశీలిస్తున్న ఏవో మాధవిలత

కీసర, సెప్టెంబర్ 26: వర్షాల వల్ల వరి పంటకు తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని, సమస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి మాధవిలత రైతులకు సూచించారు.కీసరలోని రైతుల వరి పొలాలను గురువారం ఏవో మాధవిలత, ఏఈవోలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పంట పొట్ట దశలో ఉందని, ఎకరానికి 20 కేజీల యూరియా, పోటాషియం చల్లుకోవాలన్నారు. మొగి,అగ్గి తెగ్గలు నివారణకు ఎకరాకు ఒకలీటర్ 3 గ్రాముల కోరాజిన్, ఇసోపోథియోలిన్, 1.5 మీల్లీ లీటర్ల నీటిలో పిచికారి చేయాలన్నారు. కాండం కుళ్లు తెగుళ్లుకు హైక్సాకోనజోల్ 2ఎంఎల్ లేదా ప్రొపికొనజోల్ 1ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి 15 రోజుల్లో 2సార్లు పిలకలు కింద వరకు తడిచేలా పిచికారి చేయాలన్నారు. మెడవిరుపు తెగుళ్లుకు సోప్రోథియోలేన్ 1.5మీల్లీలీటర్ల లేదా కాసుగామైసిన్ 2.5ఎంఎల్ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 10నుంచి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు వందన, రాజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

రామంతాపూర్,సెప్టెంబర్26:పెండింగ్‌లోన్న రూ.8500 కోట్ల స్కాలర్ షిప్స్‌ను, ఫీజురీయింబర్స్ నిధులు విడుదల చేయాలని కోరుతూ గురువారం యూఎస్ఎఫ్ఐ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ మెఘా డిగ్రీ కాలేజీ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మునత్‌కోబేశ్, మణికంఠ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలోకి వచ్చి 9 నెలలు గడుతున్నా నిధుల విడుదల విషయంలో తాత్సారం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేశ్‌నాయక్,రమేశ్ పాల్గొన్నారు.

ఉప్పల్ మెఘా కాలేజీ ముందు నిరసన తెలుతున్న యూఎస్ఎస్ఐ నాయకులు.

పారిశుధ్యంపై సాంస్కృతిక కార్యక్రమాలు

దమ్మాయిగూడలో మున్సిపల్ కార్మికుల సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 26: స్వచ్ఛతాహీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ సఫాయి మిత్ర కల్చరల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మహిళా సంఘాల ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే కార్పొరేషన్ ప్రగతి

జవహర్‌నగర్, సెప్టెంబర్ 26: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ ప్రగతి చెందిందని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ శాంతినగర్‌కాలనీలో మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో గురువారం భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్న బాల్‌రాజ్, నాగభూషణం, మిట్టుయాదవ్, గోపాల్‌రెడ్డి, ఉదయసింహా, వెంకటలక్ష్మి, సరోజ, కాలనీవాసులు పాల్గొన్నారు.

హోమియో వైద్య శిబిరానికి స్పందన

ఘట్‌కేసర్,సెప్టెంబర్26: హబ్సిగూడలోని ప్రాంతీయ హోమియోపతి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీ 15వ వార్డులో గురువారం నిర్వహించిన హోమియోపతి ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 196 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు హిమబిందు,దీప్తిగిల్లా,సాయికిరన్,ప్రసన్న,లక్ష్మి, చైర్మన్ కొండల్‌రెడ్డి,వైస్‌చైర్మన్ రెడ్డ్యానాయక్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా పండుగకు ఏర్పాట్లు చేయాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 26: జగ్గంగూడ గ్రామ పంచాయతీ పరిధిలో బతుకమ్మ, దసరా పండగల కోసం పంచాయతీ పరిధిలోని క్రీడా ప్రాంగణం, సంపన్‌బోల్ వాగు వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరారు. మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డికి వనతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, భిక్షపతి, నర్సింలు, ఆంజనేయులు, ధర్మారెడ్డి, శశికాంత్, రాంలింగం, శాంతమ్మ, సుజాత, దేవమ్మ, జ్యోతి, మైసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

జవహర్‌నగర్, సెప్టెంబర్ 26: తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఉద్యమకారులు భారీ ఎత్తున తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జవహర్‌నగర్ అధ్యక్షుడు సుధాకర్‌చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సికింద్రాబాద్‌లోని హరిహరకళాభవన్‌లో నిర్వహించే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఉద్యమంలా రావాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్లస్థలాలు, ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిందని, ఉద్యమకారులకు దక్కాల్సిన హామీలు నెరవేర్చుతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యమకారులంతా ఏకమై అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్ళాలని చెప్పారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

కీసర, సెప్టెంబర్ 26: కీసర ప్రధాన చౌరస్తాలో ఎయిడ్స్ కంట్రోల్ తరపున మొబైల్ వ్యాన్ ద్వారా గురువారం ఎయిడ్స్ నివారణపై అవగాహన నిర్వహించారు.కార్యక్రమంలో జోనల్ సూపర్‌వైజర్ యశోద, హెచ్‌డబ్ల్యూ రాణి కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మల్కారంలో మెడికల్ షాప్ సీజ్

జవహర్‌నగర్, సెప్టెంబర్ 26: అనుమతులు లేకుండా మెడికల్ దుకాణం ఎవరు నడిపించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శివతేజా హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని మల్కారంలో శ్రీ వేంకటేశ్వర మెడికల్ అండ్ జనరల్ స్టోర్ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు సమాచారంతో గురువారం మేడ్చల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శివతేజా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో మెడికల్‌షాపును సీజ్ చేసినట్లు తెలిపారు.

అమరేందర్‌రెడ్డికి ఎంపీ నివాళి

కీసర, సెప్టెంబర్ 26: చెత్త లారీ ఢీకొని మృతి చెదిన బీఆర్ఎస్ సీనియర్ నేత అమరేందర్‌రెడ్డి పార్థివదేహం వద్ద మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గురువారం నివాళులర్పించారు. ఎంపీ వెంట బీజేపీ నాయకులు తిరుమలరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత అమరేందర్‌రెడ్డి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 26: మేడ్చల్ మల్కాజిగిరి ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీవో శ్యాంప్రకాష్ డివిజన్ స్థాయి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు నిస్పక్షపాత వైఖరితో వ్యవహరించాలని, అట్రాసిటీ కేసుల్లో దళితులకు న్యాయం జరగాలంటే పోలీసులు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం

లెక్చరర్ల సంఘం అధ్యక్షుడిగా సీహెచ్. విద్యాసాగర్

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 26: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల సంఘం ఎన్నికలు గురువారం జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్ . విద్యాసాగర్, ఉపాధ్యక్షుడిగా యం. సిద్ధిరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్. యం. గోపి, కోశాధికారిగా చంద్రశేఖర్ ,సంయుక్త కార్యదర్శిగా ఎ. మురళి, మహిళా సెక్రటరిగా జి. శృతి, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఏ. ఉపేందర్. పి వి. రమణారెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి. నాగేందర్ తెలిపారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే కృషి

ఘట్‌కేసర్,సెప్టెంబర్26: వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ)కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ ఎస్‌బీఆర్ గార్డెన్‌లో జరిగిన ఘట్‌కేసర్,మేడిపల్లి,పీర్జాదిగూడ,బోడుప్పల్,పోచారం ప్రాంతాల విలేకరుల సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జర్నలిస్టు ఇండ్ల స్థలా కోసం దరఖాస్తులను స్వీకరించారు.యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకట్రామరెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు,ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహ్మ,జర్నలిస్టులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా యూనియన్ అధ్యక్షుడు బాల్‌రాజ్

PUBLIC NOTICE
The general public is hereby informed that my client **Sri CHEMBETI MADHU, S/o. Chembeti Narasimha,** R/o. House No. 5-14-121, Indira Nagar, H.B. Colony, Moula-ali, Hyderabad has entered into Agreement of Sale with **Smt. BIMLA RANI, W/o. Late Balwanth Singh,** R/o. 6/5, 19th Main Road, HBR Layout, Prakuthi Layout, Bangalore, Karnataka State. Inrespect of 200.00 Sq.yards admeasuring Plot No. 172, Bounded as North: Plot No. 155, South: 25' Road, East: Plot No. 171, West: Plot No. 173 and also 200.00 Sq.yards, Plot No: 77, Bounded as North: 25' Road, South: Plot No. 97, East: Plot No. 78, West: Plot No. 76 in Survey No. 65, Cheeryal Village, Keesara Mandal, Medchal-Malkajgiri Dist. If any person or persons have any right or objections in respect of the above said Plot, may approach the undersigned with relevant claim and documents within one week from the date of the publication and thereafter no claim will be entertained.
M. HARI KRISHNA, Advocate
Plot No. 149, Sai Nilayam, Steet No. 5, Krishna Nagar, Moula-Ali, Hyderabad,
Ph: 93989 25796.